క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్

సింహాద్రిపురం : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ శనివారం సింహాద్రిపురం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన సింహాద్రిపురం, వై కొత్తపల్లె, పైడిపాలెం, తెలికి గ్రామాల్లో ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సింహాద్రిపురం ఎస్సై అనిల్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు



రాజుకు కార్నియాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామానికి చెందిన పెనుగొండ పెద్ద సుబ్బయ్య (85) శనివారం మరణించారు.ఆయన భార్య కొండమ్మ, కుమారులు వెంకటరమణ, వెంకటకృష్ణ, శ్రీనివాసులు, కుమార్తె తులసి, కోడళ్లు శోభ, నాగలక్ష్మి, దేవి, మనవళ్లు విజయ్‌కుమార్, వినోద్, రవి, హరి, అనీల్, చంటి మనవరాళ్లు విజయలక్ష్మి, రోజా, సౌధామణి, అరుణ, అమలలు నేత్రదానికి అంగీకరించారు. ఈమేరకు స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇచ్చారు. రాజు టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని స్వగృహానికి వెళ్లి మృతదేహం నుంచి కార్నియాలను సేకరించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానానికి అంగీకరించిన అనంతరం 9966509364, 7093204537లకు సంప్రదిస్తే మృతదేహం నుంచి కార్నియాలను సేకరించి అంధులకు చూపునివ్వడం జరుగుతుందన్నారు.

నేడు పెద్దకుడాలకు ఎంపీ రాక

లింగాల : ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదివారం లింగాల మండలం పెద్దకుడాలకు రానున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ విషయాన్ని మండల కన్వీనర్ పివి సుబ్బారెడ్డి శనివారం తెలిపారు. అలాగే పెద్దకుడాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, వైఎస్ అభినవ్‌రెడ్డిలు ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారని చెప్పారు. బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి



వివిధ వర్గాలకు చెందిన నాయకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సురేష్‌రెడ్డి, ఎస్‌ఐ కృష్ణయ్య

లింగాల : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు లింగాల మండలంలోని కోమన్నూతల, మురారిచింతల, అంబకలపల్లె గ్రామాల్లో శనివారం ఎస్‌ఐ బీపీ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల్లో వివిధ వర్గాలకు చెందిన నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.పులివెందుల ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చరిత్ర పరిశోధకుడికి డాక్టరేట్

వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయం చరిత్ర, పురావస్తు శాఖ పరిశోధక విద్యార్థి పి. నగేష్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య పర్యవేక్షణలో అనంతపురం జిల్లాలో రాక్ ఆర్ట్ పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. దీంతో ఈయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

పచ్చదనం పెంపునకు కృషి


కడప కల్చరల్ : రాష్ట్ర శిల్పారామాల స్పెషల్ ఆఫీసర్ శ్యాం సుందర్‌రెడ్డి శనివారం కడప శిల్పారామాన్ని సందర్శించారు. గ్రీనరీ డిపార్టుమెంట్ చీఫ్ మేనేజర్ పి.రాజేంద్రారెడ్డి కూడా శిల్పారామంలోని పచ్చికను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులిద్దరూ పచ్చిక బయలుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఆప్లో దాన్ని మరింత పెంచేందుకు భవిష్యత్తులో మరింత కృషి చేస్తామని తెలిపారు.

నాడు నేడు ప్రగతి చూడు

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేక సతమతమయ్యేవారు. తగినన్ని తరగతి గదులు లేక చెట్టకింద కూర్చొని విద్యనభ్యసించాల్సి పరిస్థితి ఉండేది. పాఠశాలలకు ప్రహరీలు ఉండేవి కావు. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారాయి. ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలకు స్వస్తి పలికింది. నాడు-నేడు పనులతో ప్రభుత్వం పాఠశాలలను అందంగా తయ్యారయ్యాయి. దీంతో నేడు చిన్నారులు విరబూసిన నవ్వులతో అక్షరాలు నేర్పే పాఠశాల చెంతకు పరుగులు పెడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపుతున్నారు.



పులివెందులలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల



చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె జెడ్పీ హైస్కూల్



వేంపల్లె జిల్లా పరిషత్‌బాలికల పాఠశాల



వేముల మండలం గొందిపల్లెలోని ఎంపీపీ స్కూల్

- రూ.37కోట్లతో మారిన పాఠశాల రూపురేఖలు
- మోడల్‌స్కూలు రూపాంతరంతో పెరిగిన విద్యార్థుల సంఖ్య

నియోజకవర్గంలోని పాఠశాలల వివరాలు..	మొత్తం పాఠశాలలు	నాడునేడు ద్వారా అధునికీకరించినవి	ఖర్చు చేసినది రూ.కోట్లు	పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సంఖ్య	పెరిగిన విద్యార్థుల సంఖ్య
	306	204	178.05	953	16717

పులివెందుల టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరిగింది. విద్యా విధానంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకరావడం.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు సమకూరడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. నాడు- నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తి మారిపోయాయి. తరగతి గదులను మంచి వెలుతురు, గాలి అందేలా రూపుదిద్దారు. ప్రతి విద్యార్థి అనుకూలంగా ఉండేలా కూర్చోవడానికి డెస్కులు ఏర్పాటు చేశారు. అలాగే అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటి ప్లే గ్రౌండ్‌కు వెళ్లేందుకు ఫ్లై ఓవర్‌మార్గం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మంచి విద్యనందించే దిశగా విద్యార్థులకు జగనన్న విద్యాకానుక ద్వారా నాణ్యతతో కూడిన బ్యాగులు, బూట్లు, సాక్సులు, నోట్‌పుస్తకాలు, బైలింగ్వల్‌పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీషు డిక్షనరీ, వర్క్‌బుక్స్, యూనిఫాం, బెల్ట్‌ఇస్తున్నారు.

వసతుల కల్పన

జగనన్న గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. అంతేకాకుండా రోజుకో మెనూ అమలు చేస్తు వారానికి ఐదు కోడిగుడ్లు, చిక్కీలు, రాగిజావ అందజేస్తు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు.

- డిజిటల్‌విద్యను చేరువ చేసి విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు.
- తాగడానికి మినరల్‌వాటర్, అత్యాధునిక మరుగుదొడ్లు నిర్మించి శుభ్రంగా ఉంచుతున్నారు.
- బైజూస్‌కంటెంట్‌విద్యను అందజేసేందుకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.
- ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్‌టీవీలు, ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ద్వారా విద్యను బోధిస్తున్నారు.
- బడికి పంపే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా అమ్మ ఒడి ద్వారా ఏటా రూ.15వేలు ఖాతాల్లో జమచేస్తున్నారు.



పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు



పాఠశాలలో ఏర్పాటు చేసిన స్థలదాత పాలెం దొరస్వామినాయుడు విగ్రహం



పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్‌క్లాస్‌రూం



పాఠశాల క్రీడా మైదానానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్‌వంతెన



లింగాల మండలం గుణకనపల్లె ఎంపీపీ స్కూల్



తొండూరు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల భవనం

మెరుగైన విద్య అందుతోంది



నా పేరు నరసింహులు. పట్టణంలోని ప్రభుత్వ సత్రంబడి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాను. 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు వచ్చాయి. నాడు-నేడు పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేశారు.మెరుగైన విద్య అందిస్తున్నారు.

- నరసింహులు, సత్రంబడి విద్యార్థి

ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోయాయి



ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు ద్వారా అభివృద్ధి చెంది రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. నూతన తరగతి గదుల నిర్మాణం, బెంచీలు, అధునాతన టాయిలెట్‌లు, ఫ్యాన్లు, పుష్టికరమైన మధ్యాహ్నభోజనం తదితర అన్ని సౌకర్యాలను కల్పించారు. లక్షల రూపాయల ఫీజు కట్టే కార్పొరేట్ స్కూళ్లలో కూడా లేని ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డ్స్(ఏఎఫ్‌పీ ప్యానల్స్) ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతోంది. అత్యాధునిక పద్ధతుల ద్వారా జ్ఞానాన్ని అందించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక మార్పులు ప్రశంసనీయం.

- రమేష్, ఉపాధ్యాయుడు

వలంటీర్లు రాజీనామా

తొండూరు : మండలంలోని గోటూరు, పాలూరు, చెన్నంపల్లి, తిమ్మాపురం పేటకు చెందిన 13మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం తొండూరు ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీడీఓ విష్ణు ప్రసాద్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఐదేళ్లుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఎన్నో సంక్షేమ పథకాలను అందజేసిన తమను ప్రతిపక్షాలు హేళనగా మాట్లాడడం వల్ల మనస్థాపానికి గురై రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.

చక్రాయపేట మండలంలో..

చక్రాయపేట : మండలంలోని నెరుసుపల్లె సచివాలయం పరిదిలో ఉన్న 11మంది వలంటీర్లు శనివారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో సోమశేఖర్‌కు అందజేశారు. సందర్భంగా వలంటీర్లు శిల్ప,నవీన్ కుమార్, వై.వెంకటకృష్ణ, నాగేంద్ర, ద్వారకానాథరెడ్డి, చంగాలమ్మ, మణి,మస్తాన్ రెడ్డి, రెడ్డెమ్మ, మౌల, సీ.వెంకటకృష్ణ మాట్లాడుతూ ఇక నుంచి తాము జగనన్న స్టార్ క్యాంపెయినర్‌లుగా పనిచేస్తామని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

లింగాల మండలంలో..

లింగాల : లింగాల మండలంలో శనివారం 39మంది వలంటీర్లు రాజీనామా చేశారు. కోమన్నూతల సచివాలయం నుంచి ముగ్గురు, పెద్దకుడాలలో ఏడుగురు, మురారిచింతలలో ముగ్గురు, ఇప్పట్లలో ఏడుగురు, పార్నపల్లి సచివాలయ పరిధిలో 19మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వారి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ తేజోత్స్నకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామన్నారు.



తొండూరు: రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు

వైఎస్సార్‌సీపీలో చేరిక

తొండూరు : తొండూరు మండలం మల్లేల గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి పలు కుటుంబాలు చేరాయి. మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి వీరికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చెప్పల శ్రీరాములు, రమణ , మోహన, కువైట్ జబ్బా, నవీసాబ్, టైలర్ బాషా, మహమ్మద్, యాసిన్, అబ్దుల్, ఓతూరు ఖాసీం పీరా, ఇమాంషా, కుల్లాయమ్మ, గుజ్జల మల్లికార్జున, నాగమునెయ్య, కొట్టె శ్రీనివాసులు, భరత్, హర్షవర్ధన్, బాలుడు, చిన్నబాలుడు, రాఘవ, శోభన్ బాబు, బాబు, గండ్లూరి నాగేంద్ర, పెట్టెల రఫి, కుంచపు వీరభాస్కర, చిన్నలింగన్న, ఇసుకపల్లి మహేశ్వరరెడ్డి, పుల్లమ్మ, బాలమునెయ్య, ఓతూరు చిన్నపీరా, సిద్ధయ్య, అక్కులుగారి సుధాకర్, బండి వెంకటయ్య, కుమార్, ఇబ్రహీం, ఆవులశేఖర్, దర్గా మున్ని, ఇబ్రహీంలతో పాటు మరో 20కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి.



పార్టీలో చేరినవారితో వైఎస్ మధురెడ్డి తదితరులు

గ్రామాల్లో వైఎస్ జగన్‌కే ప్రజల మద్దతు

వేముల : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మద్దతు పలుకుతున్నారని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, జిల్లాగ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అందించడం వల్ల మళ్లీ సీఎంగా ఆయననే కోరుకుంటున్నారన్నారు. కరువుతో అల్లాడుతున్న రైతులకు కృష్ణా జలాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్‌అవినాష్‌రెడ్డిలను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, సర్పంచ్ నిర్మల, ఉపసర్పంచ్ లింగాల పార్వతమ్మ, ఎంపీటీసీ బాబ్జాన్, సొసైటీ అధ్యక్షులు మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, రవిశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, మహిళలు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వేముల: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓట్లు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి



నాగలగుట్టపల్లెలో వైఎస్ కొండారెడ్డి ప్రచారం

సంక్షేమం, అభివృద్ధి పరుగులు

చక్రాయపేట : ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టాయని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు.శనివారం ఆయన మండలంలోని నాగలగుట్టపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్నను, అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి అనేది ఏమాత్రం లేదన్నారు. కార్యకర్తలకు దోచిపెట్టడానికే సరిపోయిందని చెప్పారు. మళ్లీ వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపిస్తే పథకాలు మన ఇంటివద్దకే వస్తాయని చెప్పారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ శివప్రసాదరెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు, సురేష్‌రెడ్డి, నేతలు, శ్రీనివాసులు, మోహన్, నాగరాజు, తులసి, రాజబాబు, గంగయ్య, నాగార్జునరెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

వేంపల్లె : ఐదేళ్లపాటు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మళ్లీ ఆదరించి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నేతలు యువరాజ్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డిలు ఓటర్లను కోరారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డు, కడపరోడ్డు, పాతహాలు వీధి, తొట్టివీధి, ఖతీఫ్‌వీధి మల్లావీధి, చాకలివీధి, పాతపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఏపీ సివిల్‌సప్లై డైరెక్టర్ షబ్బీర్‌వలి, హజ్‌కమిటీ డైరెక్టర్ మునీర్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబిబుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

లింగాల : ఓటర్లు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అక్కులుగారిపల్లె, తేర్నాంపల్లె గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, ఏవి శ్రీనివాసులురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, మాజీ ఎంపీపీ నర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ నాయకులు గంగాధర రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మస్తాన్, శ్రీనివాస రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వేంపల్లె: ప్రచారం చేస్తున్న రవికుమార్‌రెడ్డి, తదితరులు



వేంపల్లె: ఓటు అభ్యర్థిస్తున్న యువరాజ్‌రెడ్డి



లింగాల: అవ్వను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష



మాట్లాడుతున్న సతీష్‌కుమార్‌రెడ్డి, వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిలేకాంపల్లె గ్రామం మేకల వాండ్లపల్లెలో పార్టీ శ్రేణులతో మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డితో కలసి ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి నేడు ఆయనకు శ్రీరామ రక్షగా నిలిచాయని చెప్పారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కేసుల భయంతో బీజేపీతో చేతులు కలిపి తనను తాను కాపాడు కునేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. గతంలో ఆయన చేసిన మోసాలనుకూడా ప్రజలు మరచి పోలేదని చెప్పారు. మళ్లీ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్నను ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టడం తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో రోహన్ నాగిరెడ్డి, మాధవరెడ్డి, సిద్దారెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, రామాంజులరెడ్డి, చెన్నారెడ్డి,బయారెడ్డి, చిదంబరరెడ్డి, సుధాకర్, మధు, బాబురెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.